## 51. జీవితంపై ఆశ వదులుకున్న రోగి చేయు దుఆ

١٥٠- «اللَّهُمَّ اغْفِرْ لِي وَارْحَمْنِي وَأَلْحِقْنِي بِالرَّفِيقِ الأَعْلى».

**150. అల్లాహుమ్మగ్ ఫిర్లీ, వర్హమ్నీ, వల్ హిఖ్నీ, బిర్రఫీఖిల్ ఆలా.**[1]

ఓ అల్లాహ్ నన్ను క్షమించు, నన్ను కరుణించు, నన్ను పరమోన్నతుడైన మిత్రుని (అల్లాహ్) వద్దకు చేర్చు (బుఖారి ముస్లిం).

151. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరణ సమయం ఆసన్నమైనప్పుడు, తన చేతులను నీళ్ళలో ముంచి ముఖమును తుడుచుకుంటూ

١٥١– لَا إِلَـهَ إِلَّا اللهُ إِنَّ لِلْمَوْتِ سَكَرَاتٍ .

**లా ఇలాహ ఇల్లల్లాహు ఇన్న లిల్ మౌతి లసకరాత్.**[2]

"అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు. నిశ్చయంగా మరణ యాతన చాలా కఠినమైనది" అని అన్నారు. (బుఖారీ).

١٥٢– «لَا إِلَـهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ، لَا إِلَـهَ إِلَّا اللهُ وَحْدَهُ، لَا إِلَـهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَا إِلَـهَ إِلَّا اللهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، لَا إِلَـهَ إِلَّا اللهُ وَلَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ».

**152. లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లలల్లాహు వహ్దహూ, లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీకలహూ, లా ఇలాహ ఇల్లల్లాహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, లా ఇలాహ ఇల్లల్లాహు వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్.**[3]

---

1. అల్ బుఖారీ 7/10 మరియు ముస్లిం 4/1893.

2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 8/144 మరియు హదీథ్‌లో అస్సివాక్ ఉన్నది.

3. అత్తిర్మిదీ ఉల్లేఖించారు, ఇబ్నుమాజహ్ మరియు దీనిని అల్బానీ సహీహ్ అన్నారు, చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/152 మరియు సహీహ్ ఇబ్నుమాజహ్ 2/317.

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు. అల్లాహ్ గొప్పవాడు అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేడు ఆయన ఒక్కడే, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేడు ఆయన ఒక్కడే, ఆయనకు సరి సమానులెవ్వరూ లేరు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేడు. శక్తిశాలి అయిన అల్లాహ్ ప్రసాదించినది తప్ప ఎలాంటి శక్తి కాని, అధికారము కానీ మాకు లేదు. (ఇబ్నుమాజ 2-317, తిర్మీదీ 3-152).